జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం, మే 11 2025 www.prajajyothinews.com పేజీలు :10


## అర్హులైన అభ్యర్థులు సర్వేయర్ల శిక్షణ



-ఈ నెల 17 లోగా సమీపంలోని మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమిని పరిశీలించిన శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి

చండూరు ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కావలసిన స్థలాన్ని ఆర్డీవో, ఇన్చార్జి ఎమ్మార్వో, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ... స్థల సేకరణకు సంబంధించి ఇప్పటికే రెవిన్యూ అధికారు లతో పలుమార్లు సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే,, నియోజకవర్గ కేంద్రంలో ఎంత ప్రభుత్వ భూమి ఉందో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారు లను గతంలో కోరారు... గౌరవ ఎమ్మెల్యే సూచన మేరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న సర్వేనెంబర్ 78 లో మర్రివాగును ఆనుకుని ఉన్న పల్లె ప్రకృతి వనం నుండి దుబ్బకాలువ రోడ్డు వరకు వున్న భూమిని పరిశీలించా రు... ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి సరిపోయే విధంగా ఇక్కడే భూమి కేటాం ఎంచాలని రెవిన్యూ అధికారులకు చెప్పారు... అందుబాటులో ఉన్న ప్రభుత్వ భ నావి ఎకి సంబంధించిన సర్వే

## సమైక్యతతో ఉగ్రవాద, మతతత్వ కుట్రలను తిప్పికొట్టాలి..!

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ, మే 10,( ప్రజాజ్యోతి ): ప్రజలు ఐకమత్యంతో మతతత్వ,ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండో-పాక్ యుద్ధం వల్ల ఇరుదేశాలకు నష్టం వాటిల్లుతుందని యుద్ధాన్ని నివారించేందకు శాంతి చర్చలకోసం అంతర్జాతీయ సమాజం, కదలాలని కోరారు. ఉగ్రవాదులు విచక్షణరహి తంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక టూరిస్టులను హత్యచే యడం భారతీ యులందరిని కలిచివేసింద ని,ఇది దుర్మార్గపు చర్య అన్నారు. అందుకు పాకిస్థాన్ కనీస పశ్చాతపం ప్రకటించక పోవడం, కాల్పుల ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులను ఇండి య నాకు అప్పగిస్తామని చెప్పక పోవడంతో భారత్ అనివార్యంగా చర్యలకు దిగింద న్నారు. రెండు దేశాల మధ్య యుద్ధంతో ఆస్తినష్టం, ప్రాణ నష్టం సంభవించే అవకా శం వుందని దీనిని నివారించేందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాల న్నారు. యుద్ధ సమయంలో దేశంలో మత విద్వేశాలు రగిలించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేసే అవకాశం వుందని ఇలాంటి ఘటనల పట్ల అప్రమత్తంగా వుండి ఐక్యతతో మతతత్వ, ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలన్నారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రవి నాయక్,డా. మల్లు గౌతంరెడ్డి,జిల్లా నాయకులు, పాదూరి శశిధర్ రెడ్డి, రేమిడల పరుశు రాములు, ఎండి అంజాద్, తిరుపతి రాంమూర్తి పాదూరి గోవర్ధనా,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చండూరు అభివృద్ధిని అణచిన రాజగోపాల్ రెడ్డి



- గర్జించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చండూరు మే 10 (ప్రజా జ్యోతి):మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చండూర్ పట్టణంలో విస్తృత పర్యటన చేసి స్థానిక సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం పూర్తిగా అభివృద్ధిలో నుంచి వెనక్కి వరలక్ష్మి వెళ్ళింది దీనికి రాజగోపాల్ రెడ్డి నిర్లక్ష్య

## పక్కదారి పడుతున్న...
# గృహ అవసర సిలిండర్లు

భూదాన్ పోచంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి) గృహ అవసర గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయి. వ్యాపారస్తులకు కాసులు కురిపిస్తున్నాయి. ఇంటి అవసరాలకు వినియో గించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు నేడు భూదాన్ పోచంపల్లి మండలంలో పక్కదారి పడుతుండటంతో వినియోగదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అందించే సబ్సిడీ వంటగ్యాస్ ను కొంతమంది వ్యాపారులు యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్లో కొనుగోలు చేసి తమ వ్యాపారానికి వినియోగిస్తుండటం షరా మామూలు అయింది. దీంతో పట్టణంలోని టీకొట్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లు, బిరియాని సెంటర్లలో ఏ హెూటల్లో చూసినా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లే దర్శనమిస్తున్నాయి. నిబంధనలు తుంగ లో తొక్కి నిర్భయంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు అని స్థానికులు వాపోతున్నారు. కమర్షియల్ సిలిండర్ల గ్యాస్ ధరతో పోల్చితే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు కొంత తక్కువ ధరకు వస్తుండడంతో వ్యాపారులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా సంబంధిత అధికారులు చూడాలని వినియోగదారులు



పలువురు కోరుతున్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తాం





**కోదాడ టౌన్ ,మే 10 (ప్రజా జ్యోతి):** తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని కోదాడ పట్టణ సిఐ శివశంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల ప్రకారం కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ లో పరిధిలో చేపట్టిన సోమవారం నుండి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడ్డ మైనర్లు వారి తల్లిదండ్రులకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని 45 మంది మైనర్ వాహనదారులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మొదటి తప్పుగా భావించి ఒక్కొక్కరికి 1500 చొప్పున ఫైన్ వి దించినట్లు తెలిపారు.పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం, రోడ్డు నిభందనలు, మోటారువాహన చట్టం ప్రకారం మైనర్స్ వాహనాలు నడపడం నిషేదం, మైనర్స్ డ్రైవింగ్ చేస్తూ ఒకసారి పట్టుబడితే వారికి 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని అన్నారు. మైనర్ పట్టుబడితే ఒక సంవత్సరం వరకు వెహికల్ రిజిస్ట్రేషన్ ఆగిపో ప్రమాదం ఉందన్నారు.రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ప్రభుత్వాలు కఠిన చట్టాలను, నిబంధనలను రూపొందించాయి అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పోలీసు శాఖ పటిష్టంగా అమలు చేస్తుంది అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ కు గరిష్ఠంగా 25 వేల రూపాయల వరకు జరిమానా ఉంటుంది, తల్లిదండ్రులను కూడా కోర్టులో హాజరు పరుస్తాం అన్నారు. డ్రైవింగ్ చేస్తూ మైనర్స్ ఒకసారి పట్టుబడితే వారి వివరాలను రవాణాశాఖవారికి పంపుతాం అని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తు దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై చర్యలు ఉంటాయి లైసెన్స్ సీజ్ చేయడం, భారీగా జరిమానా విధించడం, జైలుకు పంపడం జరుగుతుందిఅని. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిరోజూ వాహనాలు తనిఖీ చేస్తున్నాము అన్నారు, పట్టుబడ్డ మైనర్స్ కు కౌన్సిలింగ్ ఇస్తూ, ఇకనుండి నూతన నిభందనలు ప్రకారం చర్యలు ఉంటాయి. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులు బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు రంజిత్ రెడ్డి, సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ఏఎస్ఐలు షేక్ ఖయ్యూం, శ్రీనివాసులు, రమేష్, సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు లో రెవెన్యూ అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమిని పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చండూరు ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)**మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కావలసిన స్థలాన్ని ఆర్డీవో, ఇన్చార్జి ఎమ్మార్వో, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ... స్థల సేకరణకు సంబంధించి ఇప్పటికే రెవిన్యూ అధికారులతో పలుమార్లు సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే,, నియోజకవర్గ కేంద్రంలో ఎంత ప్రభుత్వ భూమి ఉందో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను గతంలో కోరారు... గౌరవ ఎమ్మెల్యే సూచన మేరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న సర్వేనెంబర్ 78 లో మర్రివాగును ఆనుకుని ఉన్న పల్లె ప్రకృతి వనం నుండి దుబ్బకాలువ రోడ్డు వరకు వున్న భూమిని పరిశీలించారు... ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి సరిపోయే విధంగా ఇక్కడే భూమి కేటాయించాలని రెవిన్యూ అధికారులకు చెప్పారు... అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ ను పరిశీలించి అందుబాటులోకి తీసుకురావాల్సిన స్థలాలను గుర్తించాలన్నారు... స్థల పరిశీలన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కావలసిన స్థల సేకరణ పై సమీక్ష చేశారు... 78 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూమి లభ్యతకు సంబంధించి రెవిన్యూ అధికారులు సర్వే మ్యాప్ ప్రజెంటేషన్ చేశారు.. మ్యాప్ ప్రకారం అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని వీలైనంత తొందరగా ఫిక్స్ చేయాలని అధికారులను ఆదేశించారు.. దీనికి సంబంధించి కొన్ని మార్పులను చేర్పులను సూచించారు గౌరవ ఎమ్మెల్యే స్థల పరిశీలనలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్, సర్వేయర్ నాగేశ్వరరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు...



# నూతన సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు

**భువనగిరి,మే 10(ప్రజాజ్యోతి)** భువనగిరి,పట్టణ నూతన సిఐగా,నియమితులైన రమేష్ ని, జర్నలిస్ట్ ఫెడరేషన్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్తియాక్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్బంగావారు నాట్లాడుతూ,భువనగిరి పట్టణం లో శాంతి భద్రతలను కాపాడాలని అన్నారు.అలాగే సీఐ రమేష్ మాట్లాడుతూ, శాంతి భద్రత ల విషయం లో జర్నలిస్ట్ లు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.



## బుర్కచర్ల గ్రామ శాఖ అధ్యక్షునిగా : నిమ్మరబోయిన గోపి ఉపాధ్యక్షునిగా కొండ ప్రసాద్





**మోతె మే 10(ప్రజాజ్యోతి)** శనివారం మోతె మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలోరాహుల్ గాంధీ గారి ఆలోచనా విధానానికి అనుగుణం గా గ్రామ కాంగ్రెస్ కమిటీ లో బహుజనులకు పెద్ద పీట%ఎ%గ్రామ జనాబా లో అత్యధిక శాతం గా వున్న బీసీ వర్గం నుంచి నిమ్మరబోయిన గోపి ని గ్రామ పార్టీ అధ్యక్షునిగా, ఎస్సీ వర్గం నుంచి కొండా ప్రసాద్ ను ఉపాధ్యక్షుని గా, వర్కింగ్ ప్రసిడెంట్ గా ఎస్టి వర్గం నుంచి దారావత్ రవి ని ప్రచార కమిటీ ఛైర్మెన్ గా ములుకూరి సురేందర్ రెడ్డి ని ప్రధాన కార్యదర్శులు గా నిమ్మరబోయిన గంగయ్య, కొండా వెంకన్న, దారావత్ మాల్సూర్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాసాని సిద్దార్థ గౌడ్ ని, మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలిగా ఇరుగు లక్ష్మమ్మ, ఓబీసీ ఛైర్మెన్ గా గుండ్ల నాగయ్య ను, ఎస్సీ సెల్ ఛైర్మెన్ గా కొండా వీరాస్వామి ని, ఎస్టీ సేల్ ఛైర్మెన్ గా బానోత్ నాగు నాయక్ ని, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి గా బానోత్ రాజేందర్ ని, యువజన కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షునిగా అర్రూరి సాయి ని, గ్రామ కాంగ్రెస్ కార్యదర్శులు గా జట్టి లింగయ్య, వాడగల దయాకర్, దారావత్ అశోక్ గౌరవ అధ్యక్షులు గా అన్నం ఇంద్రా రెడ్డి, ముఖ్య సలహాధారు గా కట్ల శేఖర్ రెడ్డి లను గ్రామ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం లో ఏక గ్రీవం గా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకుడు ములుకూరి మధుసూ దన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చిలుముల శ్యామ్ సుందర్ రెడ్డి, కోట సుశీలమ్మ మాజీ సర్పంచ్ నిమ్మరబోయిన మల్లయ్య సమక్షంలో జరిగింది

## ఎస్ ఎల్ ఎన్ ఎస్ స్టోన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరవీరుల కు నివాళులు




**భువనగిరి,మే 10 (ప్రజాజ్యోతి)**భువనగిరి పట్టణం లో ఎస్ ఎల్ ఎన్ ఎస్ స్టోన్స్ మరియు టైల్స్ వర్కర్స్ యూనియన్ యాదాద్రి,భువనగిరి జిల్లా అధ్యక్షులు,చేగురి యేసేపు ఆధ్వర్యంలో కాశ్మీర్ లో అమరులైన ప్రజలకు శాంతి చేకూరాలని స్థానిక, హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమాయక ప్రజలపై దేశ ద్రోహులు దాడులు చేయడం పిరికి పంద చర్య అని అన్నారు. భారత ఆర్మీ తలచుకుంటే మీకు పుట్టగతులు ఉండవని అన్నారు. అదే విధంగా భారత దేశ సైనికులకు పూర్తిగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం పట్టణ సీఐ పట్టణఎస్ ఐ హిరలాల్ నాయక్.శంకర్ నాయక్.దేవా నాయక్.సైదులు.శివ నారాయణ.రవి నాయక్.బా లకృష్ణ.ఇక్బాల్ చౌదరి. లాయక్.ఇమ్రాన్.డి ఎన్ చారి రత్నపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**భువనగిరి,మే 10(ప్రజాజ్యోతి)** భువనగిరి,పట్టణ నూతన సిఐగా,నియమితులైన రమేష్ ని,భువనగిరి పట్టణబి ఆర్ ఎస్ పార్టీ యూత్ లీడర్లు సయ్యద్ ఆమెర్ ఉదయగిరి ఆకాష్,34వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఎండీ అంజద్,సీనియర్ నాయకులు జిట్టా రాములు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ కి సహకరించాలని అన్నారు. అదే విధంగా భువనగిరి పట్టణం లో శాంతి భద్రతలను కాపాడాలని అన్నారు.అలాగే సీఐ రమేష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ ల మరియు పట్టణ ప్రజలు శాంతి భద్రత ల విషయం లో సహకరించాలని కోరారు.

## కోతులారం గ్రామంలో నాభి శిల బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ కార్యక్రమం

### ముఖ్య అతిథులు: కాంగ్రెస్ ముఖ్య నాయకులు





**చండూరు మే 10(ప్రజా జ్యోతి):** మునుగోడు మండలం, కోతులారం గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత కేదారేశ్వర స్వామి మరియు నాభిశిల బొడ్రా యి తృతీయ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి టీ.పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బంధువుల బాలకృష్ణ, జక్కల ఐలయ్య యాదవ్, డిసిసి మాజీ డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్ వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ పార్వతి సమేత కేదారేశ్వర నాభి శిల బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

### - ముఖ్య అతిథిగా పి సి సి చీఫ్ బొమ్మ మహేష్ గౌడ్





**మునుగోడు : మే 10. ప్రజా జ్యోతి న్యూస్** . మునుగోడుమండల పరిధి లోని కోతులర గ్రామంలో శ్రీ శ్రీ పార్వతి సమేత కేదారేశ్వర నాబీశిల బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాని గ్రామ ప్రజలు ఒగ్గు కథ మేళాలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి చీప్ బొమ్మ మహేష్ గౌడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి,రాజగోపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటిసత్యం, బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, జాజుల శ్రీనివాస్ గౌడ్, డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, టిపి సి సి అధికారం ప్రతినిధి పున్నమి కైలాస్ ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మరియు మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పాల్వ జితేందర్ రెడ్డి, తదితరు నాయకులు పాల్గొన్నారు

# చండూరు అభివృద్ధిని అణచిన రాజగోపాల్ రెడ్డి

### - గర్జించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చండూరు మే 10 (ప్రజా జ్యోతి)**:మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చండూర్ పట్టణంలో విస్తృత పర్యటన చేసి స్థానిక సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం పూర్తిగా అభివృద్ధిలో నుంచి వెనక్కి వరలక్ష్మి వెళ్ళింది దీనికి రాజగోపాల్ రెడ్డి నిర్లక్ష్యం ప్రధాన కారణమన్నీ్వజమెత్తారు.చండూరు రోడ్లన్నీ కుంటలు తలపిస్తున్నవి చండూర్ మున్సిపాలిటీ రోడ్లు పూర్తిగా గోతులపాలై ప్రజలకు ప్రమాదకరంగా మారాయి.ఇది రాజగోపాల్ రెడ్డి పరిపాలనలో అభివృద్ధిపై పూర్తిగా ఆసక్తి లేదని వారు అన్నారు.,మధ్యలో ఆపేసిన డ్రైనేజీ పనులు చండూర్ మెయిన్ సెంటర్లో రోడ్డు ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణాన్నిపూర్తి చేయాల్సిన డ్రైనేజీ పనులు అర్ధాంతరంగా ఆపేయడం వల్ల మురుగు నీటితో జనజీవనం అయోమయంగా మారింది. రాజగోపాల్ రెడ్డి అజ్ఞానం వల్లే ఈ పని పూర్తి కాలేదని తీవ్రంగా వ్యాఖ్యానించారు.మరమ్మత్తులు చేయని పాత రోడ్లుపాత రోడ్లు పూర్తిగా ధ్వంసమైనవి మిగిలిన మరమ్మతులకు పట్టించుకోలేదు. ఇది ప్రజల పట్ల రాజగోపాల్ రెడ్డి చూపిన నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.సగం రోడ్డుతో ఆగిపోయిన పనులు అనేక చోట్ల రోడ్డు పనులు ప్రారంభించి, మధ్యలో ఆపేయడం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.ఇది రాజగోపాల్ రెడ్డి పాలనలో భాద్యతా రాహిత్యాన్ని స్పష్టంగా చూపుతోంది అని మండిపడ్డారు.తూకం లేని ధాన్యం కొనుగోళ్లురైతుల నుంచి ధాన్యం తీసుకుంటూ సరైన తూకం లేకపోవడం వల్ల వారు నష్టపోతున్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యవసాయంపై నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది అన్నారు.కార్యకర్తలపై అక్రమ కేసులుసామాన్య కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించడం రాజ్యాంగ విరుద్ధం.

ఇది రాజగోపాల్ రెడ్డి నాయకత్వపు అసహనాన్ని, ప్రజాస్వామ్యానికి ముప్పుగా నిలుస్తున్న తత్వాన్ని చూపుతోంది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.చండూర్ ని రెవెన్యూ డివిజన్ చేసిన ఘనత:తానే చండూర్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా మార్చినట్టు గుర్తుచేశారు.కానీ, రాజగోపాల్ రెడ్డి ఆ కృషిని కొనసాగించకుండా పూర్తిగా విస్మరించారని విమర్శించారు.

**రూ.30 కోట్లతో అభివృద్ధి:**

తన ఎమ్మెల్యే కాలంలో రూపాయలు 30 కోట్లతో చండూర్ కి మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. అయితే రాజగోపాల్ రెడ్డి ఒక్క రూపాయి అభివృద్ధి కూడా చేయలేదని ఘాటుగా అన్నారు.మాల్ మల్లెపల్లి రోడ్డును అర్ధాంతరంగా ఆపేసిన ఘటన:తానే ప్రారంభించిన రోడ్డును సగం వరకే చేసి, మిగిలిన పనులను బిల్లులు ఇవ్వకుండా ఆపేశారు.ఇది రాజగోపాల్ రెడ్డి అభివృద్ధిపై ఆసక్తిలేని మరో ఉదాహరణ అని స్పష్టంగా చెప్పారు.చండూర్ మున్సిపాలిటీని తానే రూపొందించానని:మున్సిపాలిటీగా చండూర్ ను గుర్తించించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. కానీ రాజగోపాల్ రెడ్డి ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు.అభివృద్ధిపై ఆయనకు సోయి లేదు:రాజగోపాల్ రెడ్డి గొప్పలు చెప్పడంలో ముందుంటారని, అభివృద్ధి కోసం మాత్రం ఏ చర్యా తీసుకోలేదన్నారు. ప్రజలు మాటలు కాదు, పనులు చూస్తారు. ఈ విషయంలో రాజగోపాల్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని తేల్చి చెప్పారు.రైతుబంధు లేని పరిస్థితి:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకున్న రైతుబంధు అమలు చకచకా జరగడం లేదు.కానీ, రాజగోపాల్ రెడ్డి ఈ అంశంపై నోరెత్తకుండా, రైతుల కష్టాలను విస్మరించి నిశ్చలంగా ఉన్నారు అని విరుచుకుపడ్డారు. రైతు భీమా లేదు:రైతు మృతి చెందితే తక్షణ సాయం అందే రైతు భీమా నిర్లిప్తంగా నిలిచిపోయింది.ఇ రైతుల పట్ల రాజగోపాల్ రెడ్డి గారి నిర్లక్ష్యాన్ని సూటిగా చూపిస్తోంది అని అన్నారు.

**హీరో"లా నటించడమే పని:**

"పక్కన నలుగురిని పెట్టుకుని హీరోలా నటిస్తారు గానీ, ప్రజల నష్టాలను పట్టించుకోరు" అని వ్యాఖ్యానించారు.ఇది ప్రచారకే పరిమితమైన రాజగోపాల్ రెడ్డి నేతృత్వానికి నిదర్శనం అన్నారు.ఆర్ అండ్ బి మంత్రిగా వాళ్ళ అన్న ఉన్నా పనులే లేవు: "వల్లన్న ఆర్ అండ్ బి మినిస్టర్ అంటారు కానీ, ఒక్క రోడ్డే చేయించలేరు" అని విమర్శించారు. ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించిన నాయకుడిగా రాజగోపాల్ రెడ్డి నిలిచారన్నారు.

**నేను మినిస్టర్ కాకుండానే అభివృద్ధి చేశా:**

"నాకు మినిస్టర్ పదవి లేకపోయినా, నియోజకవర్గానికి రూపాయలు 600 కోట్లు తెచ్చి అభివృద్ధి చేశా" అన్నారు.ఇది నిజమైన ప్రజానాయకుని తత్వం, రాజగోపాల్ రెడ్డి మాత్రం పదవి ఉన్నా పని చేయలేదని ధ్వజమెత్తారు.

**అవినీతిలో ప్రభుత్వం నెంబర్ వన్:**

ప్రస్తుత ప్రభుత్వం పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు.ఇది ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్న ప్రభుత్వానికి నిదర్శనమని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

**నిర్లక్ష్యంలో రాజగోపాల్ రెడ్డి నెంబర్ వన్:**

అభివృద్ధి పనులపై, ప్రజల సమస్యలపై పూర్తి నిర్లక్ష్యం రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకతగా మారిందన్నారు. ప్రజలకు అవసరం ఉన్నప్పుడు కనిపించరు, ప్రచారం కోసం మాత్రమే వస్తారని అన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



**తుర్కపల్లి మండలం, మే 10(ప్రజా జ్యోతి )** గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ధర్మారం కర్శల గడ్డ తండా నుండి బిలియా నాయక్ తండా వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతవాసులు ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అని మహిళలను అడిగారు. ఈ సందర్భంగా సన్నబియ్యం వస్తున్నాయి. చాలా బాగున్నాయని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ,మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, బొత్త రాములు, పనిగట్ల సుదర్శన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు వల్ల రమేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు గడ్డమీది నిఖిల్, పాంగల బాలకృష్ణ, గురు శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**పెన్ పహాడ్ మండలం మే 10 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణం కొరకు గ్రామంలోని మహిళలు జల బిందెలతో డిజె సౌండ్ లతో పురవీధులలో అయ్యప్ప స్వామి చిత్రపటంతో ఊరేగింపులతో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి భక్తులు భక్తిశ్రద్ధలతో పూలమాలలతో అయ్యప్ప స్వామి కీర్తనలు పాడుకుంటూ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. కేరళ రాష్ట్రానికి చెందిన రవి గురుస్వామి బృందం వేదమంత్రాలతో అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జల బిందెలతో మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

**- స్పెషల్ డ్రైవ్ నందు పట్టుబడిన 80 మంది మైనర్లు, 40 వాహనాలు సీజ్.**

**- వారం రోజుల పాటు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్. వాహనాలు నడుపుతూ పట్టుబడిన పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించిన మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి.**



**మునగాల మే 10 (ప్రజా జ్యోతి):-** వారం రోజుల నుండి మైనర్ లు వాహనాలు నడుపుతున్నారన్న ఉద్దేశంతో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మునగాల సర్కిల్ పరిధిలో (మునగాల, నడిగూడెం, మోతే పోలీస్ స్టేషన్ పరిధి) పట్టుబడిన 80 మంది మైనర్ పిల్లలకు వారికి తల్లిదండ్రులకు పిలిపించి మునగాల సర్కిల్ ఆఫీసులో వాహన చట్టాలు రోడ్డు భద్రత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త నిబంధనలు జరిమానా శిక్షలు పై అవగాహనను యజమానులకు తల్లిదండ్రులపై చర్యలు మొదలగు అంశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. పోలీస్ శాఖ రోడ్డు భద్రత నియమాల పట్ల పటిష్టంగా పనిచేస్తుందని ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు ప్రమాదాల నివారణలో నూతనమైన కార్యాచరణ చేపట్టామని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాదాలు నివారణలో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి వారం రోజులుగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వాహనాలు నడుపుతున్న80 మంది పిల్లలను, 40 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినదని ఆయన తెలిపారు. పిల్లలు ఎదగడం అంటే భౌతికంగా ఎదగడం కాదు వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడం అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని వారికి వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు.పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా వారు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదం బారిన పడేస్తున్నారని తెలిపారు. పిల్లలకు ఆదిలోనే మంచి లక్షణాలు అలవరుస్తూ పెంచాలని ఎవరైనా చెడు ప్రవర్తన కలిగి ఉంటే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి లేదా చట్టపరిధిలో అవగాహన కల్పిస్తూ మంచి మార్గం వైపు నడిచేలా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన నూతన వాహన నియమ నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ ఒక్కసారి పట్టుబడితే అతనికి 25 సంవత్సరాల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని గుర్తు చేశారు. అలాగే గరిష్టంగా 25 వేల రూపాయల జరిమానా విధించడం తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తీసుకుంటూ జైలుకు పంపడం లాంటివి ఈ కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్,కానిస్టేబుల్ రామ నర్సయ్య, శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# వీరుడా వందనం... చరితమరువదు నీ త్యాగం...!

**అమరజవాను మురళీ నాయక్ కు కొవ్వొత్తులతో ఘన నివాళి, ర్యాలీ**

**పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్**






**మిర్యాలగూడ, మే 10,( ప్రజాజ్యోతి ):** పాక్ పై ఉగ్రపోరు లో వీరమరణం పొందిన భారత జవాన్ మురళి నాయక్ వీరమరణం పోరాట పటిమ, భారత చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందన్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ లు శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి అమరవీరుల స్తూపం వరకు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, గిరిజన, పలు సంఘాల నాయకుల తో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య సాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ దేశ రక్షణ ధ్యేయంగా అగ్నివీర్ లో జవాన్ గా చేరి ఇది మన జరిగిన పాకిస్తాన్ ఉగ్రవాదుల పోరులో ధైర్యంగా సుమారు ఐదు నుంచి పదిమంది శత్రువులను మట్టికరిపించి, వీర మరణం పొందాడని అతని త్యాగం, పోరాట పటిమ మరువలేని దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, సీనియర్ నాయకుడు పగిడి రామలింగయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, ఎంఏ సలీం, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, సీనియర్ జర్నలిస్ట్ కాజా అమీదుద్దీన్ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

**- వాహనాలు నడుపుతూ పట్టుబడిన పిల్లలకు... వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించిన**

**- నాగారం సిఐ రఘువీరారెడ్డి**

**నాగారం మే 10 ప్రజా జ్యోతి.** సూర్యాపేట జిల్లా నాగారం మండలం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఉత్తర్వుల మేరకు నాగారసర్కిల్ పరిధిలోని తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం,నాగారం మండల పోలీస్ స్టేషన్లలో గత వారం రోజుల నుంచి మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తుల యొక్క మోటార్ సైకిళ్లను పోలీస్ స్టేషన్లో పరిధిలో పట్టుకొని సీఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు మండలాలకు సంబంధించిన మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తులు వారి తల్లిదండ్రులు అందరినీ సిఐ ఆఫీస్ యందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా మైనర్ పిల్లలకి వాహనాలు ఇచ్చినట్లయితే వారి పైన కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకొని వారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది అని మైనర్స్ యొక్క తల్లిదండ్రుల పైన కూడా చట్ట ప్రకారం చర్య తీసుకొనబడుతుంది అని దాదాపుగా 40 మంది మైనర్ డ్రైవింగ్ చేసిన వ్యక్తులు 80 మంది వరకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్లో పార్టిసిపేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు వెంకటేశ్వర్లు బాలకృష్ణ పోలీస్ సిబ్బందిమైనర్ తల్లిదండ్రులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ మండల మహాసభను విజయవంతం చేయాలి

**నాంపల్లి, మే,10(ప్రజాజ్యోతి):** ఈనెల 13న భారత కమ్యూనిస్టు పార్టీ 15వ మండల మహాసభ నాంపల్లి మండలం వడ్డేపల్లిలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఉరుపాక వెంకటయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జాతీయ సభ్యులు కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతి దుకాణంలో సీసీ కెమెరా తప్పనిసరి

**-సిఐ చరమందరాజు**





**హుజూర్ నగర్ మే 10 (ప్రజా జ్యోతి)** బంగారం దుకాణాల యజమానులుదుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవా లని హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు అన్నారు.శనివారం పట్టణంలోని సర్కిల్ పోలీస్ కార్యాలయం నందు బంగారం దుకాణ యజమానులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బంగారం దుకాణం యజమానులు సీసీ కెమెరాలు, లాకర్ సిస్టం ఏర్పాటు చేసుకోమని, తగిన భద్రతతో కూడిన షట్టర్స్ ఏర్పాటు చేసుకోమని చెప్పడం జరిగింది.అదేవిధంగా బంగారం షాపు వద్దకు కొంతమంది దొంగలు గుంపుగా వచ్చి ఏ మర్చి ఏ విధంగా దొంగతనం చేస్తారో వివరించడం జరిగింది, అదేవిధంగా షాప్ యజమానులు అందరు కలిపి రాత్రి వేళలో సెక్యూరిటీ గార్డు ని నియమించుకోమని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం

**-హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు**



**హుజూర్ నగర్ మే 10 (ప్రజా జ్యోతి)** మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని అందుకు భారీ మూల్యం తప్పదని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు.హుజూర్ నగర్ నియోజక పరిధిలోని ఐదు మండల పోలీస్ స్టేషన్లలో గత కొన్ని రోజులుగా స్పెషల్ మైనర్ డ్రైవింగ్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా మైనర్లు నడిపిన 26 వాహనాలను సీజ్ చేసి మైనర్ డ్రైవింగ్ చేసిన వారి కుటుంబ సభ్యులకు శనివారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో సీఐ చరమంద రాజు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. మైనర్లు వాహనం నడిపితే ? 25,000 వరకు జరిమానా,మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష కూడా విధించవచ్చని తెలిపారు. దీనితో పాటు వాహన రిజిస్ట్రేషన్ రద్దు కావొచ్చని 18 సంవత్సరాలు పైబడి వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు ముత్తయ్య, బాబు, రవీంద్ర నాయక్, నరేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు